రాగం:బౌళి

తాళం: ఆది

అందుకేమి దోసమా అటువంటివాడవా

నిందలేని నీమీద నించవద్దా మోహము

1. తగవు నీవు చెప్పగా తప్పులందు లేకుండగా

నగరాదా నీతోను నయముగాను

మొగము నీవు చూడగ మొక్కులు చేతనుండగ

చిగురుబెదవులెత్తి చెప్పరాదా ప్రియము

2. విడెము చేతికియ్యగా వేడుక గాగిలించగా

కూడవద్దా నిన్ను నేను కొఱతదీర

జోడై నీవుండగాను చొక్కగా శ్రీవేంకటేశ

ఊడిగాలు సేసి వొద్దనుండరాదా ఇకను